కూడ చాలా కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయాలు తీసుకుంటున్నాయి. చాలా కఠినమైన చర్యలు తీసుకుంటాయి కూడ. వ్యాధులు ప్రభలు చున్నప్పుడు, అంటు వ్యాధులు వ్యాపిస్తున్నప్పుడు అవి అందరిని తమ గుప్పెట్లోకి తీసుకుంటాయి. కావున ప్రతి ఒక్కరు ఈ విషయంలో చాలా జాగ్రతలు పాటించాలి. ప్రభుత్వాలు ఇచ్చే సూచనలను పాటించాలి. వృద్ధులు, అనారోగ్యముతో బాధపడుచున్న వారు, వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు, శారీరకంగా బలహీనముగా ఉన్నవారు చాలా జాగ్రతలు పాటించాలి. వృద్ధులు తమ గృహాల నుండి తక్కువగా బయటికి వెళ్ళుటకు ప్రయత్నించగలరు. మస్జిద్‌కు వచ్చు వేళలలో కూడ జాగ్రతలు పాటించగలరు. ఒకవేళ ప్రభుత్వం నుండి జుమా కొరకు ఏకం కాకుడదనే ఆదేశాలు జారి కానిచో జుమా నమాజ్‌లను కూడ తమ తమ సమీపంలో ఉన్నటు వంటి మస్జిద్‌లలో సలుపగలరు. ప్రత్యేకించి స్త్రీలు మస్జిద్‌కు రాకుండా జాగ్రతలు వహించగలరు. పిల్లలతో వచ్చేవారు తప్పకుండా ఇంట్లోనే ఉండాలి. తమ శారీరక శక్తిని పెంచుకొనుటకు ఎక్కువ శాతం విశ్రాంతి తీసుకొనుటకు ప్రయత్నించాలి. పిల్లలు కూడ త్వరగా పడుకొని, త్వరగా మేలుకొనునట్లు అలవాటు నేర్పించాలి. 8 నుండి 9 గంటల వరకు నిద్రించాలి. బయటి పదార్థాలు తినకుండా తగు జాత్రలు తీసుకోవాలి. ప్రత్యేకించి చిప్స్ ప్యాకెట్స్‌ను పిల్లలకు ఇప్పించకూడదు. మంచి నీళ్ళు అధికముగా త్రాగవలెనని డాక్టర్లు పదే పదే సూచిస్తున్నారు. ప్రతి గంటకు ఒకసారి ఒకటి రెండు సార్లు మంచి నీళ్ళు త్రాగవలెను. అనారోగ్యమునకు గురి కాకుండా ఇది కూడ ఒక చిట్కా. చేతులను శుభ్రముగా ఉంచుకోవాలి. 5సార్లు వజూ చేసుకొనువారికి శుభ్రముగా ఉండు అవకాశం లభిస్తుంది. చేతిరుమాలుతో సహాయంతో లేదా మోచేతిని అడ్డుపెట్టుకొని తుమ్మవలెనని డాక్టర్లు సూచిస్తున్నారు. ఫలితముగా తుమ్ముల వలన వచ్చే చుక్కలు అటు ఇటు పడవు.

మొత్తానికి పరిశుభ్రత చాలా ముఖ్యం. ఇందుకోసం చాలా జాగ్రతలు తీసుకోవాలి. కాని దుఆయే మన చివరి ఆయుధం. అల్లాహ్ తాలా మనందరిని ఈ వైరస్ బారి నుండి కాపాడాలని దుఆ చేయవలెను. అహ్మదీయులందరి కొరకు కూడ ప్రత్యేకించి దుఆలు చేయవలెను. డాక్టర్లకు వచ్చిన అనుమానం వలన కొందరి అహ్మదీయులు ఈ వైరస్ కొరలలో చిక్కుకున్నారు. లేదా మరేదైన అనారోగ్యమై ఉండవచ్చును. మొత్తానికి వీరి కోసం కూడ దుఆలు చేయవలెను. ఇతర జబ్బులకు గురైన వారి కొరకు కూడ దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా వారికి కూడ స్వస్థతను ప్రసాదించు గాకా!. అల్లాహ్ తాలా ఈ ప్రపంచాన్ని ఈ వైరస్ భారి నుండి, దాని చెడు ప్రభావాల నుండి కాపాడుగాకా! జబ్బు పడిన వారికి స్వస్థత కల్గించుగాకా!, అహ్మదీయులందరికి స్వస్థత చేకూర్చి వారి విశ్వాసాన్ని, నమ్మకాన్ని పటిష్టం చేయుగాకా!.

(ఆమీన్).

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |